ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:30.06.2025 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలోని ఫార్మా ఫ్యాక్టరీలో ఈ ఉదయం జరిగిన పేలుడు ఘటనలో 12 మంది మరణించారు. 26 మంది గాయపడ్డారు.
2. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర తదుపరి అధ్యక్షుడిగా మాజీ ఎంఎల్‌సి రామచంద్రరావు పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. కాగా పార్టీ నిర్ణయం పట్ల అసంతృప్తితో గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజనామా చేశారు.
3. రాష్ట్రంలో గురుకులాల పెండింగ్ లో ఉన్న బిల్లులకు చెల్లింపులు చేయాలని, విద్యార్థులకు యూనిఫాంలు అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.
4. తెలంగాణలో అనేక చోట్ల తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

----------------------

**EXPLOSION**

సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని ఫార్మా ఫ్యాక్టరీలో ఈ ఉదయం జరిగిన పేలుడు ఘటనలో 12 మంది మరణించారు. 26 మంది గాయపడ్డారు మరో నలుగురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సిగాచి పరిశ్రమలో పేలుడు సంభవించిందని, దీనితో భారీ మంటలు చెలరేగాయని, ఆ ప్లాంట్‌లోని కొన్ని ప్రాంతాలు కాలిపోయాయని ఆయన అన్నారు. ఈ ప్రమాదంపై విచారణ జరపనున్నట్లు మంత్రి తెలిపారు.

**బైట్ వివేక్ వెంకటస్వామి**

కాగా సంఘటన స్థలానికి వెంటనే 11 అగ్నిమాపక యంత్రాలు చేరుకుని మంటలను అదుపు చేయగలిగాయి. సంఘటన జరిగిన సమయంలో దాదాపు 30 మంది కార్మికులు విధుల్లో ఉన్నారని ఫ్యాక్టరీ యాజమాన్యం తెలిపింది. ఐదుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించగా, మరికొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ పేలుడు కారణంగా ఫ్యాక్టరీ తయారీ, పరిపాలనా భవనాలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, పోలీసు సూపరింటెండెంట్ పరితోష్ సంఘటనా స్థలాన్ని సందర్శించి సహాయ, రక్షణ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషాదం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రాణాలను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత ఉత్తమమైన వైద్య సంరక్షణ అందేలా చూడాలని కూడా ఆయన ఆదేశించారు.

**PTC/SR**

---------------------

**KCR**

భారీ అగ్ని ప్రమాదంలో అనేక మంది కార్మికులు మరణించడం పట్ల బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**PN**

---------------------

**ADD EXPLOSION**

సంగారెడ్డిలోని ఒక కర్మాగారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోది సంతాపం తెలిపారు. ఈ విషాదం తీవ్ర విచారం కలిగించిందని రాష్ట్రపతి ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దిగ్భ్రాంతి వ్యక్త చేశారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాను, ప్రమాదంలో గాయపడిన వారికి 50 వేల రూపాయలను ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి ప్రకటించారు.

**NSD**

-----------------------

## RAMACHANDRA

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర తదుపరి అధ్యక్షుడిగా మాజీ ఎంఎల్సి రామచంద్రరావు పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. కేంద్ర నాయకత్వం ఆదేశాల మేరకు రామచంద్రరావు ఈ మధ్యాహ్నం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూసేందుకు, రామచంద్రరావు అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్టానం బలపరిచిందని బిజెపి వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నిక పూర్తయ్యాక, పార్టీ రాష్ట్ర శాఖ కొత్త అధ్యక్షుడి ఎన్నిక ప్రకటనను రేపు విడుదల చేస్తారు.

**SDP**

----------------------

## RAJA SINGH

కాగా గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజా సింగ్ పార్టీ నిర్ణయం పట్ల అసంతృప్తితో ఈరోజు బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. కొత్త రాష్ట్ర అధ్యక్షుడిని నియమించడం పట్ల తాను నిరాశ చెందానని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి కి రాసిన లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు.

**PN**

------------------------

## GOVERNOR

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలుసుకున్నారు. ఈ సమావేశంలో వారు తెలంగాణకు సంబంధించిన వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు.

**PN**

------------------------

**BREAK....**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**దేవాలయాలు**

తెలంగాణలోని అన్ని దేవాలయాలకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని నాలుగైదు పెద్ద దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు సైతం రూపొందించినట్లు దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్ తెలిపారు. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ దేవాలయానికి కూడా మాస్టర్ ప్లాన్ ను రూపొందించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.

**PTC**

------------------------

**Must-Announcement:**

Hyderabad రీజనల్ పాస్ పోర్ట్ అధికారి జొన్నలగడ్డ స్నేహజ గారితో ప్రత్యక్ష చర్చా కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది. జూలై 2న ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వినవచ్చు. ఆసక్తి గల శ్రోతలు ఫోన్-ఇన్ ద్వారా ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని, పాస్ పోర్టు సేవల గురించి తమ సందేహాలను తీర్చుకోవచ్చు. ఇందుకోసం ఫోన్ చేయాల్సిన నంబర్లు- 040 29704735, 2324 4834, 2324 4836.

**Desk**

--------------------------

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి మండలంలో ఈరోజు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉపాధి హామీ

పథకం నుండి 20 లక్షల రూపాయల నిధులతో మాదారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.

**PTC**

--------------------------

**ములుగు జిల్లా**

ములుగు జిల్లాలో రైతులు ఉపాధి హామీ కూలీల ఆదాయం పెంచడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపల పెంపకం ద్వారా ఆదాయాన్ని పెంచుకునేందుకు విధంగా చేపల చెరువులు నిర్మిస్తున్నారు. ఈ చెరువుల నిర్మాణం ద్వారా భూగర్భ జలాలను పెంచడమే కాకుండా రైతులు,ఉపాధి హామీ కూలీల ఆదాయ మార్గాలను పెంచుతున్నట్లు డిఆర్డిఓ సంపత్ రావు తెలిపారు.

**PTC/Mulugu**

--------------------

**HARISH**

రాష్ట్రంలో గురుకులాల పెండింగ్ లో ఉన్న బిల్లులకు చెల్లింపులు చేయాలని, విద్యార్థులకు యూనిఫాంలు అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బిల్లులు చెల్లించకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో ఆహారం, యూనిఫాంలతో సహా నిత్యావసర సామాగ్రి నిలిచిపోయిందని ఆయన ఆరోపించారు. జనవరి నుండి ప్రభుత్వం పెండింగ్ బిల్లులను క్లియర్ చేయకపోవడంతో గురుకులాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, గురుకులాలకు గుడ్లు, మాంసం, అరటిపండ్లు సరఫరా నిలిచిపోయిందని హరీష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

**MIDDAY**

------------------------

**మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఇరిగేషన్ సబ్ డివిజన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.

**సౌండ్ బైట్...ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**

**పిటిసీ/మంచిర్యాల**

--------------------

**WEATHER**

తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో తేలికపాటి నుండి ఒక మోస్తరు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈ మేరకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని కొన్ని ప్రదేశాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ జిల్లాల్లోని కొన్ని కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.

**PN**

----------------------

**ఆకాశవాణి**

ఆకాశవాణిలో 30 ఏళ్ల పైగా సీనియర్ కార్యక్రమ నిర్వహణలో అధికారులుగా సేవలందించిన ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి, ఏ. శ్రీహరి ఈ రోజు దరవీ విరణణ చేశారు. విష్ణువర్ధన్ రెడ్డి, ఆకాశవాణి హైదరాబాద్, నిజామాబాద్ స్టేషన్లతో పాటు, వాణిజ్య విబాగంలోను సేవలందించారు. శ్రీహరి హైదరాబాద్, కొత్తగూడెం స్టేషన్లలో సేవలందించారు. ఇంజనీరింగ్ విభాగం నుంచి ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఆర్. సాంసశివరావు, వై. ఆది నారాయణ, సీనియర్ టెక్నీషియన్ సి. సుదర్శన్ కూడా ఈ రోజు పదవీ విరమణ చేసిన వారిలో ఉన్నారు.

**DESK**

-----------------------

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం.... తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 30th JUNE, 2025**
**SDP:HR (Released at 16:30) PAGE NO: 01**

**INSPECTION:** Telangana Pradesh Congress Committee President Mahesh Kumar Goud said that over 25,000 Congress workers, including village, mandal and district presidents and other functionaries are expected to participate in Village Level Congress Presidents' meeting scheduled for July 4 at LB Stadium in Hyderabad. Congress president Mallikarjuna Kharge will be the chief guest on the occasion. Speaking to media today after inspecting arrangements for the upcoming event Mahesh Kumar Goud said Kharge is coming to give strength to our party's grassroots and to inspire a democratic fightback.PN 8

**EXPLOSION:** Twelve people were killed and 26 others injured, some of them critically, following an explosion in a chemical reactor at a pharma factory in the Pashamylaram industrial area of Sangareddy district in Telangana this morning. According to State Labour Minister Vivek Venkataswamy said, four more workers are reported trapped under debris. He said the explosion occurred at Sigachi Industries, triggering a massive fire that engulfed parts of the facility. Immediately 11 fire engines rushed to the spot and managed to bring the blaze under control. Factory management stated that around 30 workers were on duty at the time of the incident. While five workers died on the spot, others succumbed to injuries at the hospital. The explosion also caused severe damage to factory's manufacturing and administrative buildings. District Collector Praveenya and Superintendent of Police Paritosh visited the site and are supervising relief and rescue operations. Chief Minister Revanth Reddy expressed deep grief over tragedy and directed officials

to take all necessary steps to save lives. He also instructed them to ensure the injured receive the best possible medical care.PTC/SR 15

**Add Explosion:** President Droupadi Murmu and Prime Minister Narendra Modi have expressed condolences to the victims of a fire accident at a factory in Sangareddy today. In a social media post, President Murmu said she is deeply saddened by the tragedy and extended support to the bereaved families. Narendra Modi has announced an ex-gratia of two lakh rupees to the next of kin of each deceased from Prime Minister's National Relief Fund and 50 thousand rupees to those injured in the accident.**(FOR BOTH LANGUAGES) NSD 7**

-



**HARISH:** Bharat Rashtra Samithi (BRS) MLA Harish Rao today urged the State government to clear pending bills of gurukuls and to provide uniforms for students. He alleged that non-payment of bills has halted essential supplies, including food and uniforms in gurukuls across the State. The Siddipet MLA claimed that gurukuls are in disarray because the government has not cleared the pending bills since January. In a statement, Rao further said gurukuls aren't receiving eggs, meat and bananas due to non-payment of bills. The former health minister alleged that education and health of students from SC, ST, BC and minority students are under threat due to the Congress government's apathy. MIDDAY 9

**KCR:** BRS chief and former Chief Minister Chandrashekhar Rao also expressed deep shock over the death of several workers in the massive fire accident. PN 2

**RAMACHANDRA:** The suspense over the next president of the Telangana unit of the Bharatiya Janata Party (BJP) has come to an end, with the party high command finalising the name of senior leader and former MLC Ramachandra Rao for the top post. Following the directive from the Central leadership, Ramachandra Rao filed his nomination papers this afternoon, party sources said. The sources added that

the BJP leadership in order to ensure a smooth election process, the high command arrived at a consensus on Ramachandra Rao's candidature. The election and formal announcement of the new State president is scheduled for tomorrow. SDP 8

**WEATHER:** Light to Moderate Rain or Thunder showers Very likely to occur at **many** places over Telangana. A yellow alert has been issued. Heavy rain Very likely to occur at isolated places in the districts Jayashankar Bhupalapally, Mulugu, Bhadradri Kothagudem of Telangana. Thunderstorm accompanied with Lightning Very likely to occur at isolated places in the districts all of Telangana. Strong surface winds very likely to prevail at isolated places in ALL districts. PN 6

**RAJA SINGH:** Goshamahal BJP MLA Raja Singh quit the party today. In a letter addressed to State president and Union Coal Minister Kishan Reddy, the Goshmahal MLA said in the letter that he was disappointed at the appointment of new State president. He also said the appointment of new Head of the Party comes at a time when BJP stands at threshold of forming its first government in Telangana. He felt such a choice raises serious doubts on the direction the party is heading to. PN 7



**MoU:** In a significant reaffirmation of long-standing academic collaboration, Osmania University Vice Chancellor Prof. Kumar Molugaram visited the College of Defence Management (CDM) in Secunderabad today to strengthen institutional ties. The CDM and Osmania University entered a Memorandum of Understanding (MoU) signed in 1994 and has evolved over last three decades. Osmania University collaborates with CDM in curating the content and conduct of the flagship academic programme - Higher Defence Management Course and grants post-graduate degree in management studies. PN

**CONTEST:** Aaryajanani an NGO working for pregnant women announces Online National Youth Contest on Swami Vivekananda's scholarships. The national-level online youth contest is aimed at equipping youth with India's rich cultural and spiritual heritage. The Competition is opened for people of 18–30 age

group. The contest offers scholarships worth 29 lakh rupees to top 150 winners.This contest's theme is drawn from Swami Vivekananda's Practical Vedanta and his Jnana. Interested can register at aaryajananicontests.org, and for further details WhatsApp on 89778 63881. PN

**MEDIA:** BRS senior MLA and former Minister G Jagadish Reddy said a section of the media, backed by anti-Telangana forces, was conspiring to malign party president Chandrashekhar Rao and its working president KT Rama Rao in the name of reporting on the phone tapping case. Speaking at Telangana Bhavan today, Jagadish Reddy said politically motivated media houses in the name of journalism are spreading baseless news. PN

**GOVERNOR:** State Governor Jishnu Dev Varma, called on Prime Ministe Narendra Modi, today at New Delhi. During the meeting, they discussed various developmental issues pertaining to Telangana. PN

**KHULA**The Telangana High Court's verdict on Muslim women's absolute right to seek divorce through Khula has triggered controversy. The All India Muslim Personal Law Board (AIMPLB) has called a meeting tomorrow. It is expected that the verdict will have a huge impact on many cases pending in family courts across the State. As per the ruling made by a division bench comprising Justice Moushumi Bhattacharya and Justice BR Madhusudhan Rao, a Muslim woman has an absolute right to seek divorce through khula, a form of dissolution of marriage initiated by the wife under Islamic law, without requiring her husband's consent.SHAFFEQ(URDU ONLY)

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 30th JUNE, 2025**
**SDP:HR** **(Released at 17:41)** **PAGE NO: 04**

## HEADLINES

1. Twelve people were killed while 26 others injured, some of them critically, following an explosion in a chemical reactor at a pharma factory in the Sangareddy district this morning.
2. The BJP party high command finalising the name of senior leader and former MLC Ramachandra Rao for the State Chief post. Goshamahal BJP MLA Raja Singh quits party in disappointment.

3. Bharat Rashtra Samithi (BRS) MLA and former Minister Harish Rao State government to clear pending bills of gurukuls and to provide uniforms for students.

4. Light to Moderate Rain or Thunder showers Very likely to occur at **many** places over Telangana.

**ORDER**

EXPLOSION – KCR -ADD EXPLOSION – RAMCHANDRA – RAJA SINGH – GOVERNOR

**BREAK**

INSPECTION - HARISH - MEDIA – WEATHER – MEDIA - MOU – CONTEST – KHULA - OTHER ITEMS IF ANY...